# ప్రధాన ఆంధ్రనగరాలలో విడుదల!

# మే 31

"త్రిలింగ జననీ దివ్యపతాకం
తెలుగు కోటలో నిల్పుటకే
తెలుగు పౌరుషం జూపుటకే
తెలుగు జాతి నిర్మించుటకే
రండీ ఆంధ్రులు - లెండీ వీరులు - లెండీ - లెండీ ఈనాడే"

మహోజ్వల ఆంధ్ర చరిత్రను చాటే చిత్రం

## నవీన భారత్ వారి




—* తారాగణం *—

లక్ష్మిరాజ్యం, ఉమాదెవి, కనకలింగేశ్వరరావు, ముంజులూరి కృష్ణరావు, నగరాజరావు, నటేశం, కాశీ చెంచు, సుబ్బరామిరెడ్డి, రమణారెడ్డి మొదలైనవారు

*

★

కెమెరా:
వెంకట్రామన్

★

సౌండ్:
రామచంద్రన్

★

ప్రొడక్షన్ డైరెక్టరు:
కె. పట్టాభి రామరెడ్డి

★

మ్యూజిక్:
ప్రభల సత్యనారాయణ

★




డైరెక్టర్:
గోపాలరావు, రామగోపాల్

★

Producers:
The Naveena B...th Pictures Ltd.

STUDIO
Prakjyoti

For Bookings:
K. RAJAGOPALA REDDY Esq.
St'Thome High Road, Mylapore, Madras.

# దైవలీలలు:

4 వ పేజీ కొరవ.

...త్రి వేళా దిగులు మరచిపోయేరు. ఆనందాబ్ధిలో గడుపుతున్నారు జీవితం. తీరిక సమయం పత్రికల కబుర్లతోనో, కాంగ్రెస్ ముచ్చట్లతోనో, రాట్నంతోనో గడిచిపోతోంది.

చైత్రమాసం. అప్పుడే యెండలు జాస్తిగా వున్నాయి. అందులో ఆంధ్రదేశంలో కృష్ణాతీరాన వుండే బెజవాడ విషయము చెప్పాలా! వృషరి కొండ ప్రదేశం! అది అనుభవపరులకే తెలియాలి గాని చెప్పలాభంలేదు.

సాయంత్రం నాలుగు దాటింది. యింకా వేడిగాలి పయురకు తిరగలేదు. విడిసి పడుతోంది. యెండ. సరళ రాట్నం ముందు పెట్టుకొని కూచుంది అప్రయత్నంగా కుడికన్ను అదిరింది. గడియారం టంగ్ మని అరగంట కొట్టింది. పక్కింటివాళ్ళ పాపడుకుక్క అదోరకంగా వెర్రికేక పెట్టింది.

సరళకు చివుక్కుమన్నది. మనస్సు. యేదో చెప్పరాని దిగులు ఆవేశించింది. ఆ అవ్యక్త బాధ యేమిటో అర్థంకాలేదు. రాట్నం తీసుకపోయి లోపల పెట్టింది. తనకు తెలియకుండానే గుమ్మంలోకి పెరటిలోకి తిరగసాగింది. ఒళ్ళంతా బరువుగావుంది. యేమీ తోచడంలేదు. మంచంమీద వాలింది. మరచిపోడానికి చేతనైనంత ప్రయత్న చేసింది. యెన్నోరకాలయిన ఆలోచనలు పోతున్నాయి. దిండులో దాచుకుంది ముఖం. ముఖం చల్లబడిపోయింది. దిండంతా తడిసిపోయింది.

కామేశ్వర్రావు స్కూలునుంచి యింటికి వచ్చినాడు. రోజులాగా గుమ్మంలో రాట్నం త్రిప్పుకుంటూ ప్రత్యక్షంకాలేదు. సరళ గుండెలు గతుక్కుమన్నాయి. గబగబా తలుపు తెరచుకొని నడిచాడు.

ఎవరో వస్తున్న చప్పుడయింది సరళ దిగులంతా దిగమింగింది. నవ్వు తెచ్చుకొని యెదురొచ్చింది భర్తకి. కామేశ్వర్రావు భార్యని చూడడంతోనే అంతామరచిపోయాడు. సంతోషంతో అన్నాడు ఎల్లుండినుంచీ శెలవలు ప్రారంభం.

మర్నాడు ప్రొద్దున స్కూలుకు వెళ్లాడు కామేశ్వర్రావు. అటెండెన్సు రిజిష్టరులో సంతకం పెట్టబోతున్నాడు. సంతకం పెట్టొదంటూ వక కాగితమిచ్చాడు హెడ్‌మాష్టరు. గబా గబా విప్పి చదివాడు. ముఖం వెలవెలబోయింది. కండ్ల ముందర చీకటి వ్యాపించింది. విచారపరంపరలతో యెట్లాగో యింటికి చేరుకున్నాడు. మంచానికి అడ్డంగా బడ్డాడు.

“ఏమండీ, అప్పుడే వొచ్చారేం?” అన్నది సరళ. అతను భార్యముఖం చూడకుండా ముఖం వొత్తిగిలి పడుకున్నాడు. సమాధానం చెప్పలేదు.

“ఏమండీ, మాట్లాడరేం?” అందివళ్లుకొట్టుతూ. సమాధానం లేదు. పక్కలో కూచొని వంగి చూసింది. ఏదో విచారంలో వున్నట్టు గ్రహించింది.

“ఏమండీ, యిల్లా వున్నారేం యివ్వాళ” అని ప్రశ్నించింది తిరిగీ. కామేశ్వర్రావు సమాధానం చెప్పకుండా ఆమెవంక చూడసాగినాడు.

“చెప్పరేం! యేమండీ విచారంగా వున్నారు?” అన్నది, సరళ భర్త కళ్లల్లో చూస్తూ. కామేశ్వర్రావు యిప్పటికీ సమాధానంచెప్పలేదు.

ఆమె దీనంగా “మీ విచారం తెలుసుకో కూడందయితే అడుగడం మానేస్తాలేండి” అన్నది.

ఈమాట అతనికి కష్టంగా తోచి ‘నావిచారం చెపుతే నువ్వు నాకంటె యింకా దుఃఖపడతావు’ అన్నాడు.

“దుఃఖపడను చెప్పండీ”

“కాదు. నాకు తెలుసు నీసంగతి!”

“అబ్బా, నన్ను యేడ్పించకండీ, త్వరగా చెబుదురూ?”

“నేను చెప్పను”

“మీ పుణ్యముంటుందీ ఆ విచారం నాకూ చెపుతే నేనూ–”

“ఆ నేనూ యేడుస్తావంటావు”

“సరే చెప్పకపోతే దాచండీ” అని వెక్కిళ్ళ మీదనుండి రెండు మూడు కన్నీటిబిందువులు రాల్చింది. చూశాడు కామేశ్వర్రావు.

“చెప్పలేకుండా వున్నాను సరళా” అని

కామేశ్వర్రావు వణుకుతున్న చేతుల్తో జేబులోనుండి కాగితం తీసిచేతిలో పెట్టాడు. విప్పి ఆత్రంగా చదివింది సరళ. తలమీద పెద్దపిడుగు బడ్డట్టయింది. “ఎందుకని నిలిచిపొమ్మన్నట్టు?” అన్నది.

“యస్పెషల్ క్వాలిఫికేషన్ లేదనేమో అనుకుంటాను” యీమాట కామేశ్వర్రావెంతో విచారంగా చెప్పాడు.

తానుదుఃఖిస్తే భర్త మరీదిగులు పడతాడనుకుంది. “చూడండి, పుట్టించినవాడు పొట్టకుమాన్పడు లేండీ”

“చాలా దిగులుగావుంది సరళా”

“దిగులెందుకూ? కొన్నాళ్లువెన్నెల, కొన్నాళ్లు చీకటి. కష్టాలు యెల్లకాలం కాపురముంటాయా? యీ మధ్య ప్రచారక ప్యాసయినవాళ్ళకి యివన్నీ అక్కర్లేదని ప్రకటించినట్టుంది. మీకు గమనంలేదూ?”

“ఏమో సరిగాగమనంలేదు.”

“సరే యేమైనాగానీండి, డైరెక్టరుకు తెలవండి అసలయిన భగవంతుడే ఉన్నాడు. యేదో దారి చూపించకపోతాడా!”

“ఊఁ”

“ఊఁ అంటేగాదు. మధ్యాహ్నం తప్పకం అర్జీ రాసి పారెయ్యండి డైరెక్టరుకు”

దేశం అట్టుడికినట్లు వుడికిపోతోంది. స్వరాజ్యాందోళనతో. రేపో యెల్లుండో కాబోతుంది సత్యాగ్రహం. స్వాతికార్తెలో ముత్యపు చిప్పలు నోళ్లు తెరుచుకున్నట్టు ప్రజలు స్వాతంత్ర్య శంఖారావానికి సిద్ధంగావున్నారు.

కామేశ్వర్రావుకు వుద్యోగంపోయి తొమ్మిదోనెల జరుగుతోంది. యీతొమ్మిది నెల్లనుంచీ అతను గవర్నరుపేటలో జాతీయ విద్యాలయ మొంటూ పెట్టాడు. పెద్దపెద్ద నాయకుల్ని పిలిపించి వుపన్యాసాలిప్పించాడు. వలంటీరుక్లాసులు పెట్టాడు. వయోజన విద్యాప్రచారం చేశాడు. కూలివాలి చేసుకొనే వాళ్లకిరాత్రి పాఠశాలలు తెరిచాడు. ప్రత్యేకంగా స్త్రీలకూడా, సరళాదేవి ఆధిపత్యంతో వకశాఖ యేర్పరిచాడు. విద్యాలయం **C. I. D.** నిఘాలో వుందంటే వూహించండి విద్యాలయం యెట్లాపనిచేస్తోందీ!

ఆదంపతులు చేసిన సేవకి జిల్లాసోషలిష్టుసంఘం వాళ్లు గౌరవించారు. కామేశ్వర్రావిప్పుడు ఆర్గనైజరు జిల్లాసోషలిష్టుసంఘానికి. ఆదంపతులంటే ఆబాలగోపాలానికి తెలుసు.

అప్పుడే బజారునుంచివచ్చిన కామేశ్వరరావు పిలిచాడు ‘సరళా’ అని!

‘ఆ’ అన్నది వంటింట్లో సరళ.

‘దబ్బునరా మాట’


‘యెందుకూ?’ (సరళవచ్చి)

“రంగా అరెస్టయాడు”

“యెప్పుడూ? యెవురు చెప్పారుమీకు”

“యిదిగో చూడు ఆంధ్రపత్రిక. యింటర్నమెంటు వుత్తరువు వుల్లంఘించాట్ట. యీసందర్భంలో భారతీరంగా ఏంచెప్పిందోచూశావా?”

కొరవ 8 వ పేజీలో చూడుడు—




నకలుమందులను చూచి
మోసపోకుడు.
40 సంవత్సరములుగా ప్రఖ్యాతి
జెందిన దివ్యామృతము




అమృతాంజనము




తామరమందు
సకలవిధములైన చర్మ
వ్యాధులను రెండేపూతలతో
నిర్మూలము చేయును



డోంగ్రేగారి
బాలామృతము
బలహీనమైన బిడ్డలకు
పుష్టియున్ను బలమున్ను
ఆరోగ్యము నిచ్చును.

రామకృష్ణ ఖాదీభాండారం
★ ట్రంకురోడ్డు– నెల్లూరు. ★
మావద్ద అన్నిరకాల శుద్ధఖద్దరు దొరుకును. సన్నము, జరీపేటు, రాజపాళెం, పొందూరు కనుపూరు, మున్నగు అన్నిరకాలేకాదు ఆర్డరిస్తే కోరినమాదిరి నేయించి గూడా యిస్తాం
రాయసంరావు జగన్నాథం,
ప్రొప్రయిటరు.

## దైవ లీలలు:

7 వ పేజీ కొరవ.

"యేం చెప్పిందేం" అన్నది ఆత్రంతో సరళ.

"దానినర్థంతో భారతదేశం ముందుబాంకే మునుజాతి యింట్లో కూర్చొనగూడదట...."

ఇంతలో పోస్టుజవాను పిలిచాడు వీధిలో. వెళ్ళి వుత్తరం అందుకున్నాడు. సంతోషంతో వచ్చాడు లోపలికి.

"యెక్కన్నుంచి వుత్తరం?" అన్నది సరళ.

"జిల్లాబోర్డునుంచి వచ్చింది. సీనియరుగా రు 45/ గ్రేడుయిచ్చి బందరు వేస్తున్నారు! రేపు నాలుగతేదీ జాయిను గావాలట"

సరళ ముఖం వివర్ణమయింది. దీనంగా చూచింది కామేశ్వరరావు కేసి "మీరువుద్యోగం చేయడం నాకిష్టంలేదు. దేశానికిద్రోహం చేసిన వాళ్లవుతారు. అన్నది.

"మరి జీవితం జరగొద్దూ"

"ఈ తొమ్మిదిమాసాలనుంచి జరగడంలేదా?

నిజంగా కామేశ్వరరావుకు వుద్యోగంచేయాలనిలేదు. సరళ యేమంటుందోనని అల్లా అన్నాడు. భార్యకింత దేశాభిమానం వుంటంచూచి దగ్గరకి తీసుకొని "సరళా! భారతీదేవి శిష్యురాల్నని పించావు నువ్వు! నీవంటివాళ్లే గావాలి దేశానికి" అన్నాడు మందహాసంతో.

సరళ భర్తగుండెమీద ముఖంపెట్టి పైకిచూసింది. గోడమీద నవ్వుతూ నిల్చుని పెడుతున్న గాంధీజీ పటం కనుపించింది. పక్కింటి ప్లీడరుగారి అమ్మాయి "భారతమాతా భాగ్యనేతా" అని పాడుతోంది హార్మోనీమీద.

ఆవాళ అంగళ్ళన్నీ మూశారు. విద్యార్థులను స్కూళ్ళకు వెళ్ళలేదు. పట్టణమంతా సందడిగా వుంది. రామమోహన్ లైబ్రరీ ఆవరణం తిరునాళ్లగావుంది. యిసకవేస్తే రాలకుండా వురజనం, యింకా కొంతమంది మోటార్లలోనూ, బట్టాలలోను, సైకిళ్ళమీద, నడిచీ విరివిగా వస్తున్నారు.

ఈ అలజడిఅంతా యేమిటోనని అడుగుతారేమో పాఠకులు? నాలుగోతేదీ గాంధిపేటలో రంగా అరెస్టును గర్హిస్తూ ప్రభుత్వానికి అవమానకరంగా వుపన్యాస మిచ్చారని కామేశ్వరరావు దంపతుల్ని యిండియా డిఫెన్సు రూలుక్రింద అరెస్టుచేశారు. దానికి నిరసన సభ చేస్తున్నారు పౌరులంతానూ.

ఇంతకూ దైవలీలలు వర్ణనాతీతాలు! నాలుగోతేదీ స్కూల్లో జాయినుగమ్మని వుత్తరువు కాని జైల్లో జాయినయ్యాడు కామేశ్వరరావు.

---

## జార్జి లాన్సు బెరీ

ఈయన ఉత్తమపురుషుడు. భారతదేశమునకు మరువరానివాడు. ఈయన ఉన్నతాదర్శములతో బ్రిటిషు కార్మికపక్షానికొక వెలలేని రత్నంగా వుండేవాడు. సామ్యవాదమునందు సంపూర్ణవిశ్వాసము గల విజ్ఞాని. భారతదేశ పరాధీనతకు చింతిల్లుచూ, తనకు వీలైనంతవరకు బ్రిటిషువారి హృదయపరివర్తనకు పాటుబడిన పుణ్యమూర్తి. "క్రోధము క్రోధము జెంచును" అనువాక్యము యీయనకు బాగానచ్చి అహింసాసిద్ధాంతమును అమూల్యాగ్రముగ గ్రహించినవాడు.

ఈయన తన 80 వ యేట లండనులో చనిపోయినాడు.

---

## సింగరకొండ మహాత్యము

యిది గుంటూరుజిల్లా వంగోలు తాలూకా అద్దంకికి వుత్తరంగా 2 మైళ్ల దూరములోవున్న సుప్రసిద్ధ క్షేత్రము. యిచ్చట రెండు సాధారణ కొండలున్నవి. పడమరకొండమీద ఆనాదిలో సింగరయ్య అను రుషిపుంగవునిచేత ప్రతిష్టింపబడిన శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవాలయమున్నది. దానిలోనుంచి అరమైలు దూరములోనున్న పడమరతట్టు గుండ్లకమ్మలోకి రహస్య మార్గమున్నది. యీమార్గాన వెళ్లి ఆరుషి స్నానము చేయుదురట. నేటికి కూడా ఆగుహా చిహ్నము కనుపించును. కొండప్రక్కనే పశ్చిమవాహినియై గుండ్లకమ్మనదిలో కలియు భవనాశి అనే చిన్నయేరున్నూ, రెండుకొండల మధ్యనుంచి మద్రాసునుంచి హైదరాబాదు వెళ్లు రోడ్డును చుట్టుకొనియున్న నాగవెముడు గుట్టలు, పలుకమలైన చెట్లు కలిగి మహాభయంకరముగానుండి, ఎరుకల యానాదులు అప్పటిదాగి దార్లుకొట్టుచూ పక్షియైననూ పయిన పారాడ వెరచుచూ, అపరయుమలోక దృశ్యమోయన నలరారుచుండును.

24 ఏండ్లనాడు బ్రిటిష్‌వారివల్ల యీయేరుకు అడ్డుకట్ట కట్టబడి చెరువుగా ఏర్పడ్డది. యీకట్ట వకప్రక్క కొండవున్నందున చాలా దూరము లేదుగాని చూపరులకు మహానందమున్నూ భీతిన్ని కలుగజేయును. అప్పటినుంచి దీనిని భవనాశి చెరువందురు. అప్పుడిచ్చటున్న కొన్నిగుట్టలు కొట్టించగా చెరువుకు లోతట్టు తూర్పుగా పడమర కొండ అనుకొని వుత్తరంగా వక చక్కని ఆంజనేయ శిలావిగ్రహము కనుపించినదట. ఎత్తు 6 అడుగులు. చాలా ప్రసన్నమైన విగ్రహమట. ప్రసన్నాంజనేయులనే పేరుతో పిలుస్తూ పునరుద్ధారణ జరిపించినారు.

మారాజు పేరమ్మ, గొల్ల సుబ్బయ్య అనే భక్తులు అచ్చటనే నివసించిదినదినము సేవలుసల్పుచున్నంతట, ప్రజలకు మొక్కులు సఫలమే ఉదాహరణంగా చందాలతో చిన్నఆలయము కొండమీది నరసింహస్వామివారి ధ్వజారోహణం జరిగినవి. ఆంజనేయ దేవాలయముకు పడమరగా రెండు సత్రములు. దక్షిణంగా మండపము, సత్రము కొన్ని చిన్నశిలలు మారాజు పేరమ్మ సమాధి భజనశాల విశ్రాంతివినోదశాలలు తూర్పు సుబ్బన్న యిల్లు వీరాంజనేయాలయము వుత్తరంగా భవనాశితటాకతరంగ శోభ్యము చింతవనము భావి యింకాయెన్నో రామణీయాపతమై నలరారుచు భవనాశి తననామమును సార్థకం చేసుకొనుచున్నది.

ప్రతి శనివారమున్నూ యిచ్చటవరపడేవారు వేలసంఖ్య. ఆప్రభలరాకడ, భక్తబృందములభజనలు, మృదంగ ధ్వానములు చూచితీరాలెగాని చెప్ప శక్యంగాదు. అనేకవేల పశువులను ప్రదక్షిణం చేయించుదురు. నారవారము వక గొప్ప తిరునాల జరుగుతుంది. యిటు రాజమండ్రినుంచి అటు పల్నాడు, యిటు హైదరాబాదు నుంచి భక్తులు విధివిరామము లేక వచ్చి మొక్కులు చెల్లించి అభీష్టములు పొందుచున్నారు. వారము నాడేగాక నిత్యప్రదక్షిణాల కెందరో అచటనే కాపురా లున్నారు.

ఆనాటి మహాభయంకరమెల్ల లోక కళ్యాణ భాజనమై మనోహరమై అనంత శృంగార రామణీయకమై దినదిన ప్రవర్ధితంబై చూపరుల కమందానందమును గొల్పు భవనాశి తటప్రదేశమందు, అనాథ శరణాగతుండగు శ్రీ లక్ష్మీనృసింహ శ్రీ ప్రసన్నాంజనేయులు భక్తసంరక్షణ చేయుచుండుట యీనాటిప్రజల మహాభాగ్యమును చాటుచున్నది. ఇట్టిక్షేత్రమునకు భక్తులెల్లరు వచ్చి ఆనందించ కోర్తాను.

—మారెళ్ల సీతారామయ్య

---

## "అహో హా"

సోమయాజుల వెంకటశేషయ్య.

హిందూపుర నాట్యకళా పరిషత్ వారిచే పారితోషికమందిన వెంకటగిరివారి ఆ "యహోహా"ను ఉపాధ్యాయపండిత పరిషత్ వారి సహాయార్థం గత 10 తేది ప్రదర్శించి నెల్లూర్లో చరితార్థులైరి.

రత్నకళాభిజులు, పురపాలక సంఘోద్యోగులు నటకులు, వీరసంఖ్య జాస్తి నాటకప్రదర్శనానికి,

కార్యనిర్వాహకులు తగినంత ప్రకటన చేయలేదు. సింహపురీయులు ఆదరించాలేదు. ఉపాధ్యాయులు శ్రద్ధపుచ్చుకొని టిక్కెట్లు అమ్మలేదు. యిక డబ్బు ఏలావస్తుంది?

పెట్టినఖర్చులు వచ్చినంతు రాలేదంటే సింహపురీయులు తల వంచుకోవద్దా? ఉపాధ్యాయులు, కార్యనిర్వాహకులు సిగ్గుపడొద్దా?

---


రసాయనిక గుణముగల శాస్త్రీయమైన ఈ ఇంగువనే కొనుడు.

సైన్సుపికే


టి. టి.

మిన్నకి యింగువ

మీ ఆహారమును సులభముగా జీర్ణముచేయును.

బహుమానపు చీటీలతో అమ్మబడును.

మంచి బహుమానముల కొరకు కూపనులను భద్రపరచుడు.




కాకర్ల కామాక్షయ్యగారి

పక్షవాత నివారణీ డిపో.

ట్రేడ్ మార్కు



రిజిష్టరు 2480

మా భువనేశ్వరి గుళికలు పక్షవాతం, మూత్రవాతం, చచ్చు, తిమ్మిర్లు మొదల్గు కోట్లకొలది జనులకు అపత్కాలంములో ప్రాణదానమొసగి ప్రపంచ మంతటను ప్రసిద్ధి చెందినది. కాకర్ల కామాక్షయ్యగారి ఫోటోమార్కుగల ఔషధములు మాత్రమే వుపయోగించుడు.

8 రోజులకు భువనేశ్వరి గుళికలు, తైలం, కంటిమందు రు 6—0—0

కాకర్ల వెంకటప్పయ్య, నేటివ్‌డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు,

సాకర్లవారివీధి, నాళమ్మగుడి ప్రక్కన నెల్లూరు.

## అరెస్టులు - ఆంక్షలు

### శ్రీకాకుళం.

గుంటూరుజిల్లా పొన్నలగడ్డ రామలింగయ్యగారిని 14 వ తేదీన స్వగ్రామములో అరెస్టుచేసి శ్రీకాకుళం తీసుకువెళ్లి లాకప్‌లో వుంచారు. కేసు వివరాలు తెలియవేమ. పలాసాలో యిచ్చిన ఉపన్యాసాల సందర్భమై వుంటుందని వూహ.

### సహజానంద దినం.

అఖిలభారత ఫార్వర్డు బ్లాకు కిసానుసభవారు శిక్షననుభవిస్తున్న స్వామీజీకి కృతజ్ఞత తెలుపడంకోసం యీనెల 19 తేదీన బొంబాయిలో జరుపతలచిన సభలనూ సమావేశాలనూ ఊరేగింపులనూ, బొంబాయి పోలీసు కమీషనరు బహిష్కరించారు.

★

బొంబాయిలోని స్థానిక ఫార్వర్డుబ్లాకు డిక్టేటర్లు గిరిధరలాల్ ధక్కర్, పి. జానీగార్లు, పైపోలీసుఉత్తర్వుల నుల్లంఘించినందుకు అరెస్టు కాబడ్డారు.

### దినాజ్‌పూరు జిల్లా.

ఈజిల్లా మేజస్ట్రీటు, జిల్లాలోపల సభలు, సమావేశాలు, ఊరేగింపులు అక్టోబరు 20 వ తేదీవరకూ జరుపగూడదని, 3 రోజుల ముందు అధికారుల ఆజ్ఞను తీసుకొని జరుపవచ్చునని, ఆజ్ఞనుల్లంఘించిన వారికి 3 సం॥ శిక్ష, జుల్మానా విధింపబడునని రక్షణశాసనాన్ని అనుసరించి శాసించారు.

### నాగపూరు.

"ఇంక్విలాబ్ జిందాబాద్" అనే హిందీ కరపత్రంలో చట్టవిరుద్ధ విషయాలున్నాయని మధ్యపరగణాల ప్రభుత్వం నిషేధించింది.

### తిరుచినాపల్లి.

యం. కళ్యాణసుందరం మొదలియార్ దండపాణి, రాజామణి, కరుప్పయ్య, అను కార్మిక నాయకులు రక్షణచట్టంక్రింద అరెస్టు చేయబడ్డారు.

### కలకత్తా.

శ్రీమతి విమల్‌ప్రతిభాదేవి గారు బర్న్‌పూర్ కార్మికప్రదేశంలో ప్రవేశించగూడదని బెంగాలు ప్రభుత్వం ఆజ్ఞాపించింది.

కెంపన్‌పూరులో కార్మిక ప్రచారకులుగా వున్న రమేశచంద్ర ఆచార్యాగారు బీహారు రాష్ట్రంలో ప్రవేశించగూడదని బెంగాలుప్రభుత్వం నోటీసు యిచ్చింది.

### మీరట్

అనుసుయ మకాణాదారుల సహాయినోట్లకు చిల్లర యివ్వకపోతే వారిని పోలీసువారు భారతరక్షణ చట్టప్రకారం అరెస్టుచేసి, సిటీమేజస్ట్రేటు వద్దకు తీసుకవెళ్లారు. వారిని జైలుఅధికారుల స్వాధీనంలో వుంచవలసిందని మేజస్ట్రేటు ఆజ్ఞాపించారు.

### పాట్నా.

బీహారు రాష్ట్రీయ ఫార్వర్డుబ్లాకువారు అధ్యక్షులు కె. శీలభద్ర యాజీగారు, జాతీయవారం రోజులలో బహిరంగసభలలో యుద్ధవ్యతిరేక ఉపన్యాసాలు గావించారని, రక్షణ చట్టంక్రింద అరెస్టు కాబడ్డారు. వీరిని హజారీబాగ్ తీసుకువెళ్లారు.

ఇద్దరు ఫార్వర్డుబ్లాకు సభ్యులు పాట్నా సిటీయందు డిప్యూటీ మేజస్ట్రేటు కోర్టు ధిక్కరించి జాతీయపతాకాన్ని ఎగురవేయ ప్రయత్నించి అరెస్టు కాబడ్డారు.

### ముల్తాన్.

ముల్తాన్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులైన లాలా ... రక్షణ చట్టంక్రింద అరెస్టు చేశారు.

---




*Producers:*
Navyakala Films Ltd,
*Sir Desikachari Road*
MYLAPORE :: MADRAS

*Distributors:*
**Sree Sitaram Pictures**
*Proprietor:* **T Nagapotha Rao**
GANDHINAGAR :: BEZWADA

# మే 31 న

ఆంధ్ర దేశంలో
ముఖ్య కేంద్రాలలో

## విడుదల!




నెల్లూరు
న్యూటాకీ పిక్చర్ పాలెస్
బెజవాడ
శ్రీ దుర్గాకళామందిరం
తెనాలి
శ్రీ సత్యనారాయణ టాకీస్
బందరు
బృందావన టాకీస్
కాకినాడ
మెజెస్టిక్ సినిమా
ఏలూరు
శ్రీ రామకృష్ణ టాకీస్
రాజమండ్రి
జయ టాకీస్
విజయనగరం
శ్రీ కృష్ణ సినిమా
బెంగుళూర్
సాగర్ టాకీస్
సికింద్రాబాద్
రాజేశ్వర టాకీస్
విశాఖపట్నం
పూర్ణా థియేటర్
మద్రాస్
7-6-40 పారగాన్ టాకీస్

సుమంగళీ
దర్శనము

# సుమంగళి

శుభప్రదము
ఆనందప్రదము.

A B.N.REDDI - RAMNOTH - SEKAR PRODUCTION

DIRECTED by B.N.REDDI
A VAUHINI PICTURE
DISTRIBUTED by VAUHINI

MADE AT NEWTONE STUDIO

... Zamin Ryot Power Press, 168 Danduvari St. Nellore.

10 పేజీలు అణా: సం॥ చందా రు 4: R. No. M. 3152.

# జమీన్ రైతు

—సంపాదకుడు : నెల్లూరు వెంకటామినాయుడు.

సంపుటం 11 | శుక్రవారము: నెల్లూరు : 24—5—40. | సంచిక 21

ఈ వారంలో—

1. నెల్లూరు ముచ్చట్లు.
2. ఫ్రాంసులో జర్మనీ విజయాలు.
3. ఆరెస్టులు అంశేలు.
4. రైతులీలలు కథ.
5. తిరుపతి శ్రీ క్షేత్రము.

# ఫ్రాన్సులో జర్మనీ విజయాలు

## తొలిపోరాటాల్లో జర్మనీకి విజయం కలిగినా అంత్య విజయము మాదేనని మిత్రమండలి వారంటున్నారు.

## వాయువేగంతో జర్మను సైన్యాలు బ్రిటనువైపు పోవుచున్నాయి.

### బెల్జియంలో జర్మనీధాటికు అడ్డులేకున్నది.

జర్మనీ యీనెల 10 తేదీనుండి సర్వశక్తులను కేంద్రీకరించి ప్రపంచాన్నంతా నిర్ఘాంతపరు స్తున్నటువంటి యుద్ధాన్ని సల్పుతున్నది. చండ ప్రచండమగు తుపానువలె దానినూతన పద్ధతులకు ఏదియూ అడ్డునిలువ జాలకున్నది. 10 తేదీన ఒక్కరోజునే హాలెండు, లక్జంబర్గు, బెల్జియం, దేశాల మీదికి దాడీసల్పి ఒక్కరోజులోనే లక్జంబర్గును, నాల్గురోజులలోనే హాలెండును, దేశాలను వశపరుచుకొన్న విషయం పాఠక మహాశయులకు తెలిసియే యున్నది. గత మహాసంగ్రామంలోకన్నా నేడు ఆనేకరెట్లు బలీయమైయున్నదన్న బెల్జియందేశానికి, బ్రిటిషు, ఫ్రెంచి, సైన్యాలు ఎంత సహాయము చేసినా జర్మనీ ధాటిని ఎదుర్కొన జాలకపోతున్నాది. ముఖ్యమగు అంట్వర్పు, లీజ, నామూరు కోటలు జర్మనీకి వశమైనాయి.

బెల్జియం ముఖ్యపట్టణమగు బ్రస్సెల్సునుండి ప్రభుత్వ కార్యాలయం ఆస్టెండునగరానికి 16 తేదిన మార్చబడింది. 17 తేదిన బ్రస్సెల్సు జర్మనులకు ఆహుతి అయింది.

బెల్జియానికి సహాయం చేయవెళ్లిన మిత్రమండలి సేనలు వెనుకకుమరలుచున్నాయి. ఇదొక యుద్ధతంత్రమట. యిచటతీవ్రంగాయుద్ధంజరుగుచున్నది.

బెల్జియంలోను, హాలండులోను జర్మనులు ఆక్రమించిన ప్రదేశానికి జర్మను సైనికాధికారిని నియమించారు. హాలండులో సెయిస్ ఇన్ క్వార్టును పరిపాలన సాగించడానికి అధిపతిగా ఏర్పాటుచేశారు.

జర్మనుల ధాటిని తీవ్రంగా ప్రతిఘటించగలవని ప్రకటించబడుచుండిన హాలండు, బెల్జియం దేశాల పరిస్థితులు యీవిధంగా ఆశ్చర్యకరంగా మారిపోయినాయి.

**పి. వి. సుబ్బారావు.**

హాలండు, బెల్జియం, దేశాల్లో యుద్ధంకన్నా ఫ్రాన్సులో వారంరోజులుగా జరుగుతుండే యుద్ధపోకడలు మెరుపులవలె నున్నాయి. ఎవరికిని అవగాహన కావడంలేదు. తుపాను వచ్చిందంటే ఏవిధంగా ఊడుచుక పోతుందో అదే విధంగా జర్మను సైన్యాలు వాయువేగంతో సముద్రతీరం వైపు ముందుకు పోతున్నాయి.

బెల్జియం సరిహద్దువద్ద మాగినేటు లైనుచివరన యేడాదిక్రిందట ఫ్రెంచివారు నూతనంగా నిర్మించిపట్టి రక్షణశ్రేణిని జర్మను సైన్యాలు 60 మైళ్లు ఛేదించుకొని సెడాన్ ప్రాంతంగుండా ఫ్రాన్సులోనికి జొరబడినాయి. ఫ్రెంచి సైన్యాలు బెల్జియంలో పోరాడుటకు వెళ్లియున్నందువను యీప్రాంతంలో తగిన బందోబస్తు లేకుండినందువను జర్మనులు సులభంగా రాగలిగిరని మిత్రమండలివారు ప్రకటించారు.

ఈ విధంగా చొచ్చుకొని వచ్చిన జర్మనులను మిత్రమండలివారు వుత్తరంనుండి, దక్షిణంనుండి, ముందువైపు ఎదుర్కొన్నామన్నారు. జర్మనులు ముందుకుపోవడానికి వీలులేకుండా దారులను అడ్డగించామన్నారు. కాని యిన్ని చేసినా జర్మనీసైన్యాలుయెటులనో తప్పించుకొని పోగలిగినవట. ఈ ప్రాంతంలో చాలా తీవ్రమగు, ప్రమాదకరమగు యుద్ధంజరిగింది. జర్మనుల యుద్ధ విధానం ఫ్రెంచి సేనాధిపతులకు దిగ్భ్రమకొల్పింది. ఫ్రెంచిసేనాధిపతిగ 16 తేదివరకు వుండిన గామెలిన్ గారు జర్మనీ యుద్ధం వాయువేగంతోను, ఆశ్చర్యకర్యంగాను వున్నదని అన్నారు. ఈయుద్ధాల్లో జర్మనీ సైన్యాలకే విజయం కలిగింది.

మొట్టమొదట బ్రహ్మాండమగు జర్మను మోటారు దళాలువచ్చి చల్లాచదరుచేస్తాయి. దీనితరువాత మోటారులమీద సైన్యాలువస్తాయి. దీనితోకూడా విమానాల బాంబులభీభత్సం. ఇదిగాక ఆకాశ గొడుగులద్వారా జర్మనులు ఫ్రెంచిసేనల మధ్యదిగి చెల్లాచెదరు చేస్తున్నాయి. ఇట్లా అనేక విధాలుగా యుద్ధసంక్షోభం జరుగుచున్నది.

ఫ్రాన్సులోకి జొరబడి, ప్రమాదకరమైనవన్న యుద్ధాల్లో జర్మనీ విజయం పొందగనే ప్రపంచమంతా ఆట్టుడికినట్లు వుడికిపోయింది. మిత్రమండలి విజయానికి అన్నిదేశాలు సహాయం చేయాలన్న ఘోషబయలు దేరింది.

ఈ యుద్ధంలో ఒక ముఖ్యమగు విషయం గమనించాల్సుంది. జర్మనీ ఇతరదేశాలలో జొరబడి భీభత్సం చేసి విజయంపొందుచున్నది. జర్మనీలో యేలాటి గందరగోళంలేకుండా శాంతంగా వుంది. మిత్రమండలివారు యింతవరకూ డిఫెన్సులోనే వుంటూవచ్చారు.

ఈసమయంచాలా మహోపద్రవమైనదని, మిత్రమండలికి విజయం కలగాలంటే వెనుకనుండి శత్రువును ప్రతిఘటించుటమాని, శత్రువులోనికి జొరబడి హఠమార్చే పద్ధతి అవలంబించాలని బ్రిటిషు ప్రధాని 19 తేదీన ప్రకటించాడు. 18 తేదీన పారిస్ నుండి ఫ్రెంచి ప్రధాని, విదేశాంగ మంత్రి వారలతో నూతనయుద్ధ పద్ధతులను అవలంబించుటకై సంప్రతించాడు. దీని ఫలితంగా ఫ్రెంచిసేనాధిపతిగ నుండిన గామెలిన్ తొలగించబడి, గత మహాసంగ్రామంలో మిత్రమండలివారి విజయమునకు కారకుడగు జనరల్ వేగాండు నియమించబడ్డారు. సేనాను పెటెన్ గారు వైస్ ప్రధాన మంత్రిగా నియమించబడ్డారు.

కొండంత ఆశతో వేగాండు గారిని యింకను సేనాధిపతిగా చేసినా జర్మనుల పురోగమనాన్ని ఆపలేకున్నారు. సేనాధిపతి మార్పు సందుకట్లలో ఏకధాటిగా జర్మనులు బ్రిటను వైపు వెళ్లుచున్నారు. ఫ్రాన్సుకు వాయువ్యదిక్కునవుండే ఆరాస్, అమీన్స్, పట్టణాలను జర్మనులు ఆక్రమించుకున్నారని పేటివార్తలు తెలుపుచున్నాయి. ఆరాస్‌ను మరల వశపరచుకున్నామని ఫ్రెంచివారంటున్నారు. సముద్రతీరానికి సమీపంలోకి జర్మను సైన్యాలు వచ్చినాయన్నమాట. లోవానగరాన్ని ఫ్రెంచిసేనలు ఖాళీచేశాయని, యుద్ధంలేకనే జర్మనులు ఆక్రమించారని తెలుస్తున్నది.

జర్మను సైన్యాలు ఫాన్సు సముద్రతీరంవరకు చొచ్చుకొని కలేపట్టణాన్ని పట్టుకొన్నాయంటే బ్రిటనుకు పాతిక మైళ్ళ దూరంలో చేరారన్నమాట. ఇది బ్రిటనుకు చాలా ప్రమాదకరం. హాలండునుండి సముద్రతీరమంతా జర్మనుల స్వాధీనమై యుంటుంది. విమానదాడులను బ్రిటనుమీదికి వర్షంవలె కురిపించడానికి వీలుంటుంది.

కాని ఒక్కవిషయం గమనించవాల్సుంది. ఇంతదూరం చొచ్చుకొనివచ్చిన జర్మను సైన్యాలు సుస్థిరంగా నిలువగలవా యనునది గొప్ప ప్రశ్న. ప్రస్తుత పరిస్థితులు మిత్రమండలికి అపాయకరంగా క్లిష్టంగా కనపడినా, ప్రథమపోరాటాల్లో జర్మనీకే విజయపరంపరలు లభించినా, అంత్యవిజయం మాత్రం తమదేనని బ్రిటీష్, ఫ్రెంచి ప్రధానులు ప్రకటిస్తున్నారు. మిత్రమండలివారికన్నా జర్మనీకే ఎక్కువనష్టం కలిగిందని, మిత్రమండలి సైన్యాలు చెక్కుచెదరకుండా వున్నాయనీ, కాబట్టి భయపడవలసిన కారణం లేదని అంటున్నారు. జర్మనుల నూతనపద్ధతులను ఎదుర్కొడానికి వీరు కూడా క్రొత్తఎత్తులు ఎత్తుతారట

ఆగస్టు 15 తేదీ లోపుగ యుద్ధం పూర్తిచేస్తానని జర్మనీలోని అధికారులసభలో హిట్లరు వాగ్దానం చేశాడని వార్త. ప్రస్తుతంజరిగే మెరుపు యుద్ధంవలన యీవార్తయందు సత్యమున్నదని నమ్మవాల్సుంది. కాబట్టి యుద్ధం అతిదారుణంగా వుండగలదని వూహించవాల్సుంది.

ప్రమాదపరిస్థితులను ఎదుర్కొవడానికై బ్రిటనులో తగుచర్య గైకొనుచున్నారు. లండను తూర్పు ప్రాంతంలోని, పసిబిడ్డలను వేల్సు మొదలగు ప్రదేశాలకు పంపివేశారు. గాలిగుమ్మటాల ద్వారా దిగువారిని అరికట్టడానికి 17 మొదలు 65 సం॥ వారిని వాలంటీయర్లుగా చేస్తున్నారు. అమెరికానుండి విశేషంగా విమానాలను తె[illegible] స్తున్నారు. ఫ్యాక్టరీలను ప్రభుత్వంవారే వశ[illegible] కొని ఆయుధ సామగ్రిని తయారు చేస[illegible] నేడు ఫ్రాంస్సులోగాని, [illegible] జరిగే యుద్ధఫలితాలపై బ్రి[illegible] వుంది. అందుకనే బ్రిటిష[illegible] కేంద్రీక రిస్తున్నారు.

[స్థలసంకోచం [illegible] యివ్వడానికి [illegible] క్షమింగోరి[illegible]

ప్రధాన ఆంధ్రనగరాలలో విడుదల!

# మే 31

"త్రిలింగ జననీ దివ్యపతాకం
తెలుగు కోటలో నిల్పుటకే
తెలుగు పౌరుషం జూపుటకే
తెలుగు జాతి నిర్మించుటకే
రండీ ఆంధ్రులు - లెండీ వీరులు - లెండీ - లెండీ ఈనాడే"

మహోజ్వల ఆంధ్ర చరిత్రను చాటే చిత్రం

నవీన భారత్ వారి




—* తారాగణం *—

లక్ష్మీరాజ్యం, ఉమాదేవి, కనకలింగేశ్వరరావు, ముంజులూరి కృష్ణరావు, నగరాజరావు, నటేశం, కాశీ చెంచు, సుబ్బరామిరెడ్డి, రమణారెడ్డి మొదలైనవారు

*

★

కెమెరా:
వెంకట్రామన్

★

సౌండ్:
రామచంద్రన్

★

ప్రొడక్షన్ డైరెక్టరు:
కె. పట్టాభి
రామరెడ్డి

★

మ్యూజిక్:
ప్రభల సత్యనారాయణ

★




డైరెక్షన్:
గోపాలరావు, రామగోపాల్

Producers:
B... h Pictures Ltd.

STUDIO
Prakjyoti

For Bookings:
K. RAJAGOPALA REDDY Esq.
St'Thome High Road, Mylapore, Madras.

## దైవలీలలు:

4 వ పేజీ కొరవ.

—

క్రమేణా దిగులు మరచిపోయారు. ఆనందాబ్ధిలో గడుపుతున్నారు జీవితం. తీరిక సమయం పత్రికల కబుర్లతోనో, కాంగ్రెస్ ముచ్చట్లతోనో, రాట్నంతోనో గడిచిపోతోంది.

చైత్రమాసం. అప్పుడే యెండలు జాస్తిగా వున్నయి. అందులో ఆంధ్రదేశంలో కృష్ణాతీరాన వుండే బెజవాడ విషయము చెప్పాలా! వుపరి కొండ ప్రదేశం! అది అనుభవపరులకే తెలియాలిగాని చెప్పలాభంలేదు.

సాయంత్రం నాలుగు దాటింది. యింకా వేడిగాలి చయిరదు తిరగలేదు. మిడిసి పడుతోంది. యెండ. సరళ రాట్నం ముందుపెట్టుకొని కూచుంది అప్రయత్నంగా కుడికన్ను అదిరింది. గడియారం టంగ్ మని ఆరగంట కొట్టింది. పక్కింటివాళ్ళ పాకుడుకుక్క అదోరకంగా వెర్రికేక పెట్టింది.

సరళకు చిఱుకుమన్నది. మనస్సు. యేదో చెప్పరాని దిగులు ఆవేశించింది. ఆ అవ్యక్త బాధ యేమిటో అర్థంకాలేదు. రాట్నం తీసుకపోయి ...లపెట్టింది. తనకు తెలియకుండానే గుమ్మం ...క పెరటిలోకి తిరగసాగింది. ఒళ్ళంతా బరువుగావుంది. యేమీ తోచడంలేదు. మంచంమీద వాలింది. మరచిపోడానికి చేతనైనంత ప్రయత్నం చేసింది. యెన్నోరకాలయిన ఆలోచనలు పోతున్నయి. దిండులో దాచుకుంది ముఖం. ముఖం చల్లబడిపోయింది. దిండంతా తడిసిపోయింది.

కామేశ్వరావు స్కూలునుంచి యింటికి వచ్చినాడు. రోజులాగా గుమ్మంలో రాట్నం త్రిప్పుకుంటూ ప్రత్యక్షంకాలేదు. సరళ గుండెలు గతుక్కుమన్నాయి. గబగబా తలుపు తెరచుకొని నడిచాడు.

ఎవరో వస్తున్న చప్పుడయింది సరళ దిగులంతా దిగమింగింది. నవ్వు తెచ్చుకొని యెదురొచ్చింది భర్తకి. కామేశ్వరావు భార్యని చూడడంతోనే అంతా మరచిపోయాడు. సంతోషంతో అన్నాడు ఎల్లుండినుంచీ శెలవలు ప్రారంభం.

మర్నాడు ప్రొద్దున స్కూలుకు వెళ్లాడు ...మేశ్వరావు. అ టెండెన్సు రిజిష్టలో సంతకం ...రోతున్నాడు. సంతకం పెట్టొదంటూ వక ...త మిచ్చాడు హెడ్‌మాష్టరు. గబా గబా విప్పి చదివాడు. ముఖం వెలవెలబోయింది. కండ్లముందర చీకటి వ్యాపించింది. విచారపరంపరలతో యెట్లాగో యింటికి చేరుకున్నాడు. మంచానికి అడ్డంగా బడ్డాడు.

"ఏమండీ, అప్పుడే వొచ్చారేం?" అన్నది సరళ. అతను భార్యముఖం చూడకుండా ముఖం వొత్తిగిలి పడుకున్నాడు. సమాధానం చెప్పలేదు.

"ఏమండీ, మాట్లాడరేం?" అందివళ్లుకొట్టుతూ. సమాధానం లేదు. పక్కలో కూచొని వంగి చూసింది. ఏదో విచారంలో వున్నట్టు గ్రహించింది.

"ఏమండీ, యిట్లా వున్నారేం యివ్వాళ" అని ప్రశ్నించింది తిరిగీ. కామేశ్వరావు సమాధానం చెప్పకుండా ఆమెదంక చూడసాగినాడు.

"చెప్పరేం! యేమండీ విచారంగా వున్నారు?" అన్నది, సరళ భర్త కళ్లల్లో చూస్తూ. కామేశ్వరావు యిప్పటికీ సమాధానం చెప్పలేదు.

ఆమె దీనంగా "మీ విచారం తెలుసుకో కూడందయితే అడగడం మానేస్తాలెండి" అన్నది.

ఈమాట అతనికి కష్టంగా తోచి 'నావిచారం చెపుతే నువ్వు నాకంటె యింకా దుఃఖపడతావు' అన్నాడు.

"దుఃఖపడను చెప్పండీ"

"కాదు నాకు తెలును నీసంగతి!"

"అబ్బా నన్ను యేడ్పించకండీ, త్వరగా చెబుదురూ?"

"నేను చెప్పను"

"మీ పుణ్యముంటుందీ ఆ విచారం నాకూ చెపుతే నేనూ..."

"ఆ నేనూ యేడుస్తావంటావు"

"సరే చెప్పకపోతే చావండీ" అని చెక్కిళ్ళమీదనుండి రెండు మూడు కన్నీటిబిందువులు రాల్చింది. చూశాడు కామేశ్వరావు.

"చెప్పలేకుండా వున్నాను సరళా" అని కామేశ్వరావు వణుకుతున్న చేతుల్తో జేబులోనుండి కాగితం తీసి చేతిలో పెట్టాడు. విప్పి ఆతగాంక్ష చదివింది సరళ. తలమీద పెద్దపిడుగు బడ్డట్టయింది. "ఎందుకు నిలిచిపొమ్మన్నట్టు?" అన్నది.

"యుస్పెన్షన్ క్వాలిఫికేషన్ లేదనేమో అనుకుంటాను" యీమాట కామేశ్వరావెంతో విచారంగా చెప్పాడు.

తానుదుఃఖిస్తే భర్త మరీదిగులు పడతాడనుకుంది. "చూడండి, పుట్టించినవాడు పొట్టకుమాడ్చడు లెండీ"

"చాలా దిగులుగావుంది సరళా"

"దిగులెందుకూ? కొన్నాళ్లువెన్నెల, కొన్నాళ్ల చీకటి. కష్టాలు యెల్లకాలం కాపురముంటాయా? యీ మధ్య ప్రచారక వ్యాసయివవాళ్ళకి యివన్నీ అక్కర్లేదని ప్రకటించినట్టుంది. మీకు గమనంలేదూ?"

"ఏమో సరీగాగమనంలేదు."

"సరే యేమైనాగానీండి, డైరెక్టరుకు తెలపండి ఆపయిన భగవంతుడే ఉన్నాడు. యేదో దారి చూపించకపోగాడా!"

"ఊఁ"

"ఊఁ అంటేగాదు. మధ్యాహ్నం తప్పకం అర్జీ రాసి పారెయ్యండి డైరెక్టరుకు"

దేశం అట్టుడికినట్లు వుడికిపోతోంది. స్వరాజ్యాందోళనతో. రేపో యెల్లుండో కాబోతుంది సత్యాగ్రహం. స్వాతికార్తిలో ముత్యపు చిప్పలు నోళ్లు తెరచుకున్నట్టు ప్రజలు స్వాతంత్ర్య కాంక్షారావానికి సిద్ధంగానున్నారు.

కామేశ్వరావుకు వుద్యోగంపోయి తొమ్మిదో నెల జరుగుతోంది. యీతొమ్మిది నెల్లనుంచీ అతను గవర్నరుపేటలో జాతీయ విద్యాలయమంటూ పెట్టాడు. పెద్దపెద్ద నాయకుల్ని పిలిపించి వుపన్యాసాలిప్పించాడు. వలంటీరుక్లాసులు పెట్టాడు. వయోజన విద్యాప్రచారం చేశాడు. కూలినాలి చేసుకొనే వాళ్లకి రాత్రి పాఠశాలలు తెరిచాడు. ప్రత్యేకంగా స్త్రీలకున్నూ, సరళాదేవి అధిపత్యంతో వకశాఖ యేర్పరిచాడు. విద్యాలయం **C. I. D.** నిఘాలో వుందంటే వూహించండి విద్యాలయం యెట్లాపనిచేస్తోందీ!

ఆదంపతులు చేసిన సేవకి జిల్లాపోషలిష్టుసంఘం వాళ్లు గౌరవించారు. కామేశ్వరావిప్పుడు ఆర్గనైజరు జిల్లాసోషలిస్టుసంఘానికి. ఆదంపతులంటే ఆబాల గోపాలానికీ తెలుసు.

అప్పుడే బజార్నుంచివచ్చిన కామేశ్వరరావు పిలిచాడు 'సరళా అని!'

'ఆ' అన్నది వంటింట్లో సరళ.

'దబ్బునరా మాట'

'యెందుకూ?' (సరళవచ్చి)

"రంగా అరెస్టయాడు"


"యెప్పుడు? యెవరు చెప్పారుమీకు"

"యిదిగో చూడు ఆంధ్రపత్రిక. యింటర్న మెంటు వుత్తరువు వుల్లంఘించాట్ట. యీసందర్భంలో భారతీరంగా ఏంచెప్పిందోచూశావా?"

కొరవ 8 వ పేజీలో చూడుడు—


PARALYSIS CURE

పక్షవాతము, నకు




పడిపోయినకాళ్లుచేతులకు క్షయించినవాతానికి అమోఘమైన మందు

వారంమందు. Rs. 5

బొమ్మాకేశవులు పక్షవాతస్పెషలిష్టు
సంతపేట నెల్లూరు

సకలుమందులను చూచి మోసపోకుడు.

40 సంవత్సరములుగా ప్రఖ్యాతి జెందిన దివ్యామృతము




అమృతాంజనము




తామరమందు

సకలవిధములైన చర్మ వ్యాధులను రెండేపూతలతో నిర్మూలము చేయును



డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు పుష్టియున్ను బలమున్ను ఆరోగ్యము నిచ్చును.

రామకృష్ణ ఖాదీభాండారం

★ ట్రంకురోడ్డు— నెల్లూరు. ★

మావద్ద అన్నిరకాల శుద్ధఖద్దరు దొరుకును. సన్నము, జరీపేటు, రాజపాళెం, పొందూరు కనువూరు, మున్నగు అన్నిరకాలేకాదు అర్డరిస్తే కోరినమాదిరి నేం...

రా...

## దైవ లీలలు:

7 వ పేజి కొరవ.

"యేం చెప్పిందేం" అన్నది ఆత్రంతో సరళ.

"శానిసభ్యంలో భారత దేశం కుందుతూంటే మగజాతి యింట్లో కూర్చొనగూడదట...."

ఇంతలో పోష్టుజవాను పిలిచాడు వీధిలో. వెళ్ళి వుత్తరం అందుకున్నాడు. సంతోషంతో వచ్చాడు లోపలికి.

"యెక్కణ్ణుంచి వుత్తరం?" అన్నది సరళ.

"జిల్లాబోర్డునుంచి వచ్చింది. సీనియరుగా రు 45/ గ్రేడుయిచ్చి బందరు పొమ్మన్నారు! రేపు నాలుగు తేదీ జాయిను గావాలట"

సరళ ముఖం నివర్ణమయింది. దీనంగా చూచింది కామేశ్వరరావు కేసి "మీరువుద్యోగం చేయడం నాకియిష్టంలేదు. దేశానిక్ద్రోహం చేసిన వాళ్ళవుతారు. అన్నది.

"మరి జీవితం జరిగేదెట్లా"

"ఈ తొమ్మిది మాసాలనుంచి జగడంలేదా?

నిజంగా కామేశ్వరరావుకు వుద్యోగం చేయాలనిలేదు. సరళ యేమంటుందోనని అల్లా అన్నాడు. భార్యకింత దేశాభిమానం వుండటంచూచి దగ్గరకి తీసుకొని "సరళా! భారతీదేవి శిష్యురాల్నని పించావు సుమా! నీవంటివాళ్లే గావాలి దేశానికి" అన్నాడు మందహాసంతో.

సరళ భర్తగుండెమీద ముఖంపెట్టి సైకిచూసింది. గోడమీద నవ్వుతూ చిత్రం పెడుతున్న గాంధీజీ పటం కనపించింది. పక్కింటి ప్లీడరు గారి అమ్మాయి "భారతమాతా భాగ్యోపేతా" అని పాడుతోంది హార్మోనియం.

ఆనాళ అంగళ్ళన్నీ మూశారు. విద్యార్థులును స్కూళ్ళకు వెళ్ళలేదు. పట్టణమంతా సందడిగా వుంది. రామమోహన్ లైబ్రరీ ఆవరణం తిరునాళ్ల గావుంది. యిసకవేస్తే రాలకుండా వుందిజనం, యింకా కొంతమంది మోటార్లలోనూ, జట్కాలలోను, సైకిళ్ళమీద, నడిచీ విరివిగా వస్తున్నారు.

ఈ అలజడిఅంతా యేమిటోనని అడుగుతారేమో పాఠకులు? నాలుగోతేదీ గాంధిపేటలో రంగా అరెస్టును గర్హిస్తూ ప్రభుత్వానికి అవమానకరంగా వుపన్యాస మిచ్చారని కామేశ్వరరావు దంపతుల్ని యిండియా డిఫెన్సు రూలుక్రింద అరెస్టుచేశారు. దానికి నిరసన సభ చేస్తున్నారు పౌరులంతానూ.

ఇంతకూ దైవలీలలు వర్ణనాతీతాలు! నాలుగోతేది స్కూల్లో జాయినుగమ్మని వుత్తరువు కాని జైల్లో జాయినయ్యాడు కామేశ్వరరావు.

---

## జార్జి లాన్సు బెరీ

ఈయన ఉత్తమపురుషుడు. భారత దేశమునకు మరువరానివాడు. ఈయన ఉన్నతాదర్శములతో బ్రిటిషు కార్మికపక్షానికొక వెలలేని రత్నంగా వుండేవాడు. సామ్యవాదమునందు సంపూర్ణవిశ్వాసము గల శిఖామణి. భారతదేశ పరాధీనతకు చింతిల్లుచూ, తనకు శక్తియైనంతవరకు బ్రిటిషువారి హృదయపరివర్తనకు పాటుబడిన పుణ్యమూర్తి. "కోపము కోపము పెంచును" అనువాక్యము యీతని ... అహింసాసిద్ధాంతమును ... ... గ్రహించినాడు.

...దేశములో ...

## సింగరకొండ మహాత్యము

యిది గుంటూరుజిల్లా వంగోలు తాలూకా అద్దంకికి వుత్తరంగా 3 మైళ్ల దూరములోవున్న సుప్రసిద్ధ క్షేత్రము. యిచ్చట రెండు సాధారణ కొండలున్నవి. పడమరకొండమీద ఆనాదిలో సింగరయ్య అను రుషిపుంగవునిచేత ప్రతిష్టింపబడిన శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవాలయమున్నది. దానిలోనుంచి అరమైలు దూరములోనున్న పడమరకట్టు గుండ్లకమ్మలోకి రహస్య మార్గమున్నది. యీమార్గాన వెళ్లి ఆరుషి స్నానము చేయుచుండెరట. నేటికి కూడా అగుహ చిహ్నము కనుపించును. కొండప్రక్కనే దక్షిణవాహినియై గుండ్లకమ్మనదిలో కలియు భవనాశి అనే చిన్నయేరున్నూ, రెండుకొండల మధ్యనుంచి మద్రాసునుంచి నైజామునెళ్లు రోడ్డును చుట్టుకొనియున్న నాగకేసుడు గుట్టలు, పలురకములైన చెట్లు కలిగి మహా భయంకరముగానుండి, ఎరుకల యానాదులు అప్పటిదాగి దార్లుకొట్టుచూ పక్షియైననూ చయిన పారాడ వెరచుచూ, ఆటవికులులోకి దృశ్యమోహన సలరారుచుండును.

24 ఏండ్లనాడు బ్రిటిష్‌వారివల్ల యీయేరుకు అడ్డుకట్ట కట్టబడి చెరువుగా ఏర్పడ్డది. యీకట్ట వకప్రక్క కొండవున్నందున చాలా దూరము లేదుగాని చూపరులకు మహానందమున్నూ భీతిన్ని కలుగజేయును. అప్పటినుంచి దీనిని భవనాశి చెరువందురు. అప్పుడిచ్చటున్న కొన్నిగుట్టలు కొట్టించగా చెరువుకు లోతట్టు తూర్పుగా పడమరకొండ ఆనుకొని వుత్తరంగా వక చక్కని ఆంజనేయ శిలావిగ్రహము కనుపించినదట. ఎత్తు 6 అడుగులు. చాలా ప్రసన్నమైన విగ్రహమట. ప్రసన్నాంజనేయులనే పేరుతో పిలుస్తూ పునరుద్ధారణ జరిపించినారు.

మారాజు పేరమ్మ, గొల్ల సుబ్బయ్య అనే భక్తులు అచ్చటనే నివసించిదినదినము సేవలుసల్పుచున్నంతట, ప్రజలకు మొక్కులు సఫలమే ఉదాహరణంగా చందాలతో చిన్నఆలయము కొండమీది నరసింహస్వామివారి ధ్వజారోహణం జరిగినవి. ఆంజనేయ దేవాలయముకు పడమరగా రెండు సత్రములు. దక్షిణంగా మండపము, సత్రము కొన్ని చిన్నశిలలు మారాజు పేరమ్మ సమాధి భజనశాల విఘణివినోదశాలలు తూర్పు సుబ్బన్న యిల్లు వీరాంజనేయాలయము వుత్తరంగా భవనాశితటాకతరంగ శృశ్యము చింతవనము భావి యింకాయెన్నో రామణీయోపేతమై సలరారుచు భవనాశి తననామమును సార్థకం జేసుకొనుచున్నది.

ప్రతి శనివారమున్నూ యిచ్చటజరుగుదేవారు వేలసంఖ్య. ఆప్రభలరాకడ, భక్తబృందములభజనలు, మృదంగ ధ్వానములు చూచితీరాలెగాని చెప్ప శక్యంగాదు. అనేకవేల పశువులను ప్రదక్షిణం చేయించుదురు. నారవారము వక గొప్ప తిరుణాల జరుగుతుంది. యిటు రాజమండ్రినుంచి అటు పల్నాడు, యిటు హైదరాబాదుకడ నుంచి భక్తులు విధివిరామము లేక వచ్చి మొక్కులు చెల్లించి అభీష్టములు పొందుచున్నారు. వారమునాడేగాక నిత్యప్రదక్షిణాల కెందరో అచటనే కాపురా లున్నారు.

ఆనాటి మహాభయంకరమెల్ల లోకకళ్యాణభాజనమై మనోహరమై అనంత శృంగార రామణీయకమై దినదిన ప్రవర్ధితంబై చూపరులకమందానందమును గొల్పు భవనాశి తటప్రదేశమందు, అనాదిగ శరణాగతుండగు శ్రీ లక్ష్మీనృసింహ శ్రీ ప్రసన్నాంజనేయులు భక్తసంరక్షణ చేయుచుండుట యీనాటిప్రజల మహాభాగ్యమును చాటుచున్నది. ఇట్టిక్షేత్రమునకు భక్తులెల్లరు వచ్చి ఆనందించ కోర్తాను.

—మూరెళ్ల సీతారామయ్య

## "అహోహా"

సోమయాజుల వెంకటశేషయ్య.

హిందూపుర నాట్యకళా పరిషత్ వారిచే పొగడ్తలందిన వెంకటగిరివారి ఆ "యహోహా" ను ఉపాధ్యాయపండిత పరిషత్ వారి సహాయార్థం గత 10 తేది ప్రదర్శించి సెల్లూళ్ళో చరితార్థులైరి.

రక్షకభటులు, పురపాలక సంఘాధికారులు నటకులు, పరిసంఖ్య జాస్తి నాటకప్రదర్శనానికి, కార్యనిర్వాహకులు తగినంత ప్రకటన చేయలేదు: సింహపురీయులు ఆదరించనూలేదు. ఉపాధ్యాయులు శ్రద్ధపుచ్చుకొని టిక్కట్లు అమ్మలేదు. యిక డబ్బెలావస్తుంది?

పెట్టినఖర్చులు వచ్చేవంతు రాలేదంటే సింహపురీయులు సిగ్గు పడవద్దా? ఉపాధ్యాయులు, కార్యనిర్వాహకులు సిగ్గుపడొద్దా?

రసాయనిక గుణముగల శాస్త్రీయమైన ఈ ఇంగువనే కొనుడు.

సైన్స్‌పికె
టి. టి.
మిక్సికి యింగువ

మీ ఆహారమును సులభముగా జీర్ణముచేయును.
బహుమానపు చీటీలతో అమ్మబడును.
మంచి బహుమానముల కొరకు కూపనులను భద్రపరచుడు.




ట్రేడ్ మార్కు



రిజిష్టరు 2480

కాకర్ల కామాక్షయ్యగారి
పక్షవాత నివారణి డిపో.

మా భువనేశ్వరి గుళికలు పక్షవాతం, రుద్రవాతం, చమ్ము, తిమ్మెర్ల కదిర్చి కోట్లకొలది జనులకు ఆపత్కాలములో ప్రాణదానమొసగి ప్రపంచ మంతటను ప్రసిద్ధి చెందినవి. కాకర్ల కామాక్షయ్యగారి ఫోటోమార్కుగల ఔషధములు మాత్రమే వుపయోగించుడు.

6 రోజులకు భువనేశ్వరి గుళికలు,
తైలం, కంటిమందు రు 6—0—0

కాకర్ల వెంకటప్పయ్య, నేటివ్‌డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు.
కాకర్లవారివీధి, శారదాగుడి ప్రక్కన నెల్లూరు.

## అరెస్టులు - ఆంక్షలు

### శ్రీకాకుళం.

గుంటూరుజిల్లా కొణ్ణిపల్లి రామలింగయ్య గారిని 14 వ తేదీన స్వగ్రామములో అరెస్టుచేసి శ్రీకాకుళం తీసుకువెళ్లి లాకప్‌లో వుంచారు. కేసు వివరాలు తెలియలేదు. పల్లెపాలలో యిచ్చి వుపన్యాసాల సందర్భమై వుంటుందని వూహ.

### సహజానంద దినం.

అఖిలభారత ఫార్వర్డు బ్లాకు కిసానుసభవారు నిర్బంధమునుభవిస్తున్న స్వామీజీకి కృతజ్ఞత తెలుపడంకోసం యీ నెల 19 తేదీన బొంబాయిలో జరుపదలచిన సభలనూ సమావేశాలనూ వూరేగింపులనూ, బొంబాయి పోలీసు కమిషనరు బహిష్కరించాడు.

★

బొంబాయిలోని స్థానిక ఫార్వర్డుబ్లాకు డిక్టేటర్లు గిరిధరలాల్ ధక్కర్, సి. జానీగార్లు, పై పోలీసువుత్తర్వుల నుల్లంఘించినందుకు అరెస్టు కాబడ్డారు.

### దినాజ్‌పూరు జిల్లా.

ఈ జిల్లా మేజిస్ట్రేటు, జిల్లాలోపల సభలు, సమావేశాలు, వూరేగింపులు అక్టోబరు 20 వ తేదీ మొదలు జరుపకూడదని, 3 రోజుల ముందు అధికారుల ఆజ్ఞను తీసుకొని జరుపవచ్చునని, ఆజ్ఞనుల్లంఘించిన వారికి 3 సం॥ శిక్ష, జుల్మానా విధింపబడునని రక్షణశాస్త్రాన్ని అమలుచేశారు.

### నాగపూరు.

"ఇంక్విలాబ్ జిందాబాద్" అనే హిందీ కరపత్రంలో చట్టవిరుద్ధ విషయములున్నవని మధ్యపరగణాల ప్రభుత్వం నిషేధించింది.

### తిరుచునాపల్లి.

యం. కళ్యాణసుందరం మొదలియార్ దండపాణి, రాజామణి, కరుప్పయ్య, అను కార్మిక నాయకులు రక్షణశాసనంక్రింద అరెస్టు చేయబడ్డారు.

### కలకత్తా.

శ్రీమతి బిమల్ ప్రతిభాదేవిగారు బర్న్‌పూర్ కార్మికప్రదేశంలో ప్రవేశించకూడదని బెంగాలు ప్రభుత్వం ఆజ్ఞాపించింది.

జెంషెడ్‌పూరులో కార్మిక ప్రచారకులుగా వున్న రమేశచంద్ర ఆచార్యగారు బీహారు రాష్ట్రంలో ప్రవేశించకూడదని బెంగాలుప్రభుత్వం నోటీసు యిచ్చింది.

### మీరట్

అనుమానాస్పదులుగా తిరుగుతున్నారని చెప్పి యిద్దరు వ్యక్తులను పోలీసువారు భారత దేశ రక్షణ చట్టప్రకారం అరెస్టుచేసి, సిటీ మేజిస్ట్రేటు వద్దకు తీసుకవెళ్లారు. వారిని జైలు అధికారుల స్వాధీనంలో వుంచవలసిందని మేజిస్ట్రేటు ఆజ్ఞాపించాడు.

### పాట్నా.

బీహారు రాష్ట్రీయ ఫార్వర్డుబ్లాకువారి అధ్యక్షుడు క. శీలభద్ర యాజీగారు, జాతీయవారం రోజులలో చాపాలో యుద్ధవ్యతిరేక వుపన్యాసాల గావించారని, రక్షణ చట్టంక్రింద అరెస్టు కాబడ్డారు. వీరిని ఛాప్రాకు తీసుకవెళ్లారు.

ఇద్దరు ఫార్వర్డుబ్లాకు సభ్యులు పాట్నా సిటీయందు డిప్యూటీ మేజిస్ట్రేటు కోర్టు ఆవరణములో జాతీయపతాకాన్ని ఎగురవేయ ప్రయత్నించి అరెస్టు కాబడ్డారు.

### ముల్తాన్.

ముల్తాన్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడైన లాలా ఆశానందగారిని రక్షణ చట్టంక్రింద అరెస్టు చేశారు.



# మే 31 న

ఆంధ్ర దేశంలో
ముఖ్య కేంద్రాలలో

# వి డు ద ల !

నెల్లూరు
న్యూటాకీ పిక్చర్ పాలెస్

బెజవాడ
శ్రీ దుర్గాకళామందిరం

తెనాలి
శ్రీ సత్యనారాయణ టాకీస్

బందరు
బృందావన టాకీస్

కాకినాడ
మెజెస్టిక్ సినిమా

ఏలూరు
శ్రీ రామకృష్ణ టాకీస్

రాజమండ్రి
జయ టాకీస్

విజయనగరం
శ్రీ కృష్ణ సినిమా

బెంగుళూర్
సాగర్ టాకీస్

సికింద్రాబాద్
రాజేశ్వర టాకీస్

విశాఖపట్నం
పూర్ణా థియేటర్

మద్రాస్
7-6-40 పారగాన్ టాకీస్




సుమంగళీ
దర్శనము

# సుమంగళి

శుభప్రదము
ఆనందప్రదము.

A B.N.REDDI - RAMNOTH - SEKAR PRODUCTION
DIRECTED by B.N.REDDI
A VAUHINI PICTURE
DISTRIBUTED by VAUHINI

MADE AT NEWTONE STUDIO

... Zamin Ryot Power Press, 168 Pandurari St. Nellore.